ఢిల్లీలో ఫిలిం వారోత్సవం

సెప్టెంబరు మొదటి వారంలో ఏర్పాటు

భారత ఫిలిం పరిశ్రమలో నేడున్న పరిస్థితులను, ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలను పార్లమెంటు సభ్యుల దృష్టికి, ఇతర ప్రజా సాయకుల దృష్టికి తీసుకొని రావాలనే లక్ష్యంతో ఢిల్లీలో సెప్టెంబరు రెండు నుండి ఏడు దినముల వరకూ ఫిలిం వారోత్సవాన్ని జరపడానికి నిర్ణయించారు.

ఈ ఉత్సవాలను ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (బొంబాయి) వారు ఏర్పాటు చేస్తున్నారు.

ఈ వారోత్సవాల సందర్భంలో ఉత్తర హిందీచిత్రాలను పార్లమెంటు సభ్యులు తదితర పెద్దల కోసం ఢిల్లీలో ప్రదర్శించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఇదిగాక ఫిలిం పరిశ్రమకు సంబంధించిన ఒక గోష్ఠిని కూడా ఏర్పాటు చేస్తున్నారు దీనితోపాటు మన ఫిలిం పరిశ్రమలో అగ్రశ్రేణికి చెందిన నటీనటులతో కొన్ని ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు.

మనదేశంలో ఇలాంటి ఫిలిం వారోత్సవం జరపడం ఇదే మొదటిసారి

దక్షిణభారత ఫిలిం పరిశ్రమదారుల సమావేశం

దక్షిణభారతంలో ఫిలిం పరిశ్రమకు సంబంధించిన ముఖ్యులంతా జూలై 30, 31 తేదీల్లో మద్రాసులోని దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి కార్యాలయంలో సమావేశం కాబోతున్నారు.

ఈ సమావేశంలో ప్రధానంగా మొంగ్రేజీ దేశాయ్ ఫిలిం పరిశ్రమపై తాజాగా విధించిన పన్నును పరిశ్రమలోని మూడు విభాగాలవారు వేర్వేరుగా తమతమ కార్యాలయాలలో చర్చించి నిర్ణయించుకొంటారు.

పన్నును పంచుకోవలసినవారలు (1) నిర్మాతలు. (2) డిస్ట్రిబ్యూటర్లు (3) ఎగ్జిబిటర్లు

ఈ సమావేశానికి దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి, సౌత్ ఇండియన్, మోషన్ పిక్చర్స్ స్టూడియోస్ అసోసియేషన్, హైద్రాబాద్ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆంధ్ర ఫిలిం ఛాంబర్, మైసూరు ఫిలిం ఛాంబర్, కేరళ ఫిలిం ఛాంబర్ - మొదలుగాగల సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు

ప్రాగ్‌కు భారతీయ ప్రతినిధివర్గం

జెకోస్లోవేకియాలోని ప్రాగ్‌లో జరుగుతున్న 12 వ అంతర్జాతీయ ఫిలింఉత్సవాల్లో పాల్గొనేందుకు గాను కథారంగంలో భారత కళాకారుడి రాజ్‌కపూర్ బలరాజ్ సహానీ, నిరూపరాయ్, కృష్ణహోత్రా బయలుదేరి వెళ్ళారు

ఆ ఉత్సవాల్లో ప్రదర్శించే చిత్రాల్లో ఉత్తమమైనవాటిని నిర్ణయించే న్యాయమూర్తులలో ఒకరుగా శ్రీ రాజ్‌కపూర్ నియమించ బడ్డారు హిందీచిత్రం "హీరామోతీ" భారత కేంద్రపక్షాన అక్కడ ప్రదర్శించబడుతున్నది

హీరామోతీ చిత్రంలో కథానాయిక పాత్రను నిర్వహించిన శ్రీ బలరాజ్ సహానీ ఉత్సవాల అనంతరం జెకోస్లోవేకియా నుండి బ్రిటన్‌కు వెడతారు మూడు వారాల తరువాతనే తిరిగి స్వదేశానికి చేరుకొంటారు

ఫిలిమ్స్ డివిజన్ వారి ఆఫీసు

విజయవాడలోనే తిరిగి నెలకొల్పాలని విజ్ఞప్తి

దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి వారు దక్షిణాన ఫిలిం పరిశ్రమకు సంబంధించిన సమస్యలను గురించి కేంద్ర సమాచారశాఖమంత్రి డాక్టర్ కేస్కర్‌కు ఒక మెమొరాండమ్ సమర్పించుతూ అందులో విజయవాడలో ఫిలిండివిజన్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసును వుంచవలసిన అవసరాన్ని పేర్కొన్నారు

ఆంధ్రలో ఫిలిం డిస్ట్రిబ్యూషన్‌కు విజయవాడ కేంద్రంగా చాలకాలం నుండివుంది. అందువల్లనే ఆంధ్రకు సంబంధించిన ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీల కార్యాలయాలన్నీ విజయవాడలోనే వున్నాయి ఆంధ్ర ఫిలిం ఛాంబర్ కార్యాలయం కూడా విజయవాడలోనేవుంది ఈపరిస్థితుల్లో ఇప్పటి వరకూ విజయవాడలో వున్న ఫిలిమ్స్ డివిజన్ వారి డిస్ట్రిబ్యూషన్ ఆఫీసును ఇప్పుడు హైద్రాబాద్‌కు మార్చడం వలన ముఖ్యంగా కోస్తా జిల్లాలకు, కామంపేట, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోవున్న థియేటర్ల వారికి యిబ్బందిగా వుంది

అందువలన ఫిలిమ్స్ డివిజన్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసును విజయవాడలోనే తిరిగి నెలకొల్పాలనీ, అది సాధ్యంకాని పక్షంలో విజయవాడలో సబ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసునైనా నెలకొల్పాలనీ డాక్టర్ కేస్కర్‌కు దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలివారు తమ మెమొరాండంలో కోరారు.

చలన చిత్రంగా రష్యన్ చదరంగ ప్రవీణుని జీవితం

ప్రఖ్యాత రష్యన్ చదరంగం ఆటగాడు, ప్రపంచ ఛాంపియన్ అలెగ్జాండర్ అలేఖిన్ జీవిత గాథను 'మూన్ ఫిలిం' స్టూడియో వారు చలన చిత్రంగా తీయడానికి సంకల్పించారు ఈ చిత్రానికి క్రైమ్ విక్టిమ్ దర్శకత్వంవహించుతున్నారు అలేఖిన్ పాత్రను మాస్కో ఆర్టు థియేటర్‌కు చెందిన ప్రఖ్యాత నటుడు శ్రీ బోరిస్ లివశాన్ నిర్వహించబోతున్నారు

నమ్మిన బంటుకు ప్రశంసలు

స్పెయిన్‌లోని సాన్ సెబాస్టియన్‌లో జరిగిన ఎనిమిదవ అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాల్లో ప్రదర్శన బడిన తెలుగు చిత్రం "కంభూ ఫిమ్స్" వారి "నమ్మినబంటు" బాగున్నదని ప్రశంసించబడినట్లు అక్కడనుండి ఒక తేలిగ్రామ్ అందింది

ఈ సందర్భంలో ఆ ఉత్సవాలకు హాజరైన ఆంధ్ర ప్రతినిధివర్గం ఒక పత్రికాగోష్ఠిని ఏర్పాటుచేసి ఆంధ్ర ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వివరాలను తెలియజేశారు

చిత్ర సమీక్ష:

సుఖదవవారి

భక్త శబరి

శబరుల అటవిక జీవితాన్ని చక్కబెట్టడానికి దొరగారు శబరి విఫల ప్రయత్నాలు చేస్తుంది కొందరు శబరులు ఒడిగట్టిన ఘోరమైన కృత్యానికి ఒక పాధ్యేయుణిచేత శపింపబడి అంతులేని ఆపదలకు, అశాంతికి శబరి లోనవుతుంది తనకు విశేషోపదేశం కలిగించిన ఒక మునిపుంగవుని ఆశ్రయించడానికి తిరిగే కారణం కావడం శబరిని మరింత కలచివేస్తుంది మునిదూషణ తిరస్కారాలకు గురిఅవుతుంది. తనను చేరదీసిన విశాల హృదయుడైన ఒక మహర్షికి శుశ్రూష చేస్తూ భక్తి మార్గమే ముక్తిమార్గమని శబరి గ్రహిస్తుంది శ్రీ రాముని సాన్నిధ్యంలో తనువు చాలిస్తుంది నదిగా శబరి అవిర్భవిస్తుంది

రామాయణంలోని శబరికి అనేక చిన్నపుల పలవలు చేర్చి సినీ కథగా రూపొందించారు రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు.

అపార్థానికి, అజ్ఞానానికి ఆహుతియైన కరుణ పాత్ర రూపకల్పన బాగుంది.

కె. వి. యస్ రెడ్డి, మాధవబుర్ ముదేల కొట్‌డోరు దృశ్యాల చిత్రీకరణ కథ సమాజాన్నాశానికి తోడ్పడిందని చెప్పాలి

శబరులపల్లి, పాలగుమ్మి, మల్లాది, కడ్డాది వ్రాసిన పాటలు బాగున్నాయి వీటికి సెంద్యాల ఉత్తమ సంగీతాన్ని సమకూర్చారు "గోముదూడ వేడుకు, నీమోముచూడ వేడుకు" "ఏమిరామకథ శబరీ శబరీ" పాటలు కలకాలం నిలిచే వాటిలో కొన్ని.

ఇంతటి మంచిసంగీతం ఈ మధ్య చిత్రాలలో వినపడలేదు.

పండరీ బాయి, నాగయ్య, కె. వి. ఆర్. నాగేశ్వర్రావు, పారనాథ రామకృష్ణ, రాజశ్రీ, విజయలక్ష్మి, మీనాక్షిమూర్తి, పద్మనాభం, అల్లరామలింగయ్య, మున్నగువారు నటించిన ఈ చిత్రానికి శ్రీ చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు.

నియోరియలిస్ట్ పిక్చర్స్‌వారి హిందీ చిత్రం "పోలీస్ డిటెక్టివ్"లో జాకెస్ మరియా పెడ్రో (కోతి).

ఈ చిత్రం ఆంధ్రలో భారత్ పిక్చర్ వారిచే ఈనెల 28 న విడుదల కానుంది.

నాగయ్య చిరిభాగంలో పండరీబాయి ఉత్తేజంగా నటించారు.

శ్రీ కృష్ణ సాయివారి

వీరజగ్గడు

పాలకుల నిరంకుశత్వాన్ని ఎదిరించి పీడితపాలిటి కల్పతరువై పాలకులచే దొంగ జగడంగా పిలవబడిన వీరజగ్గడు పేదల దుస్థితిని పోగొట్టడానికి పోటు బడే ఒక సామాన్య మానవుడు

నేటి సుందర్భగా రాజకుమార్తెతో జగ్గనికి కలిగిన ఇష్టమైన ప్రేమించుకుంటారు జగ్గడంటే ఆ రాజ్యాన్ని గుప్పిటిలో పొంచుకొన్న సేనాపతికి లోకువగా కరిపడదు వారి వివాహాన్ని ఆపివేయించి విజయనగరం రాజకుమారునితో రాకుమారి పెండ్లి జరిపించి, అంతపరకూ పంచంపట్టియున్న రాజు స్థానానికి తాను సింహాసనం మాక్రమించాలని ఎత్తులు పన్నుతాడు తన తండ్రిని స్వస్థత నొందించే వారితో తాను వివాహమాడుతానని రాకుమారి కపటం పన్నిస్తుంది ఇందుకు అనుకూలమైన "తుంగభద్రా జ్యోతి పుష్కరాలు" నుపయోగించి జగ్గడు అప్పుడు పట్టుపడి తీసుకొచ్చి రాకుమారిని పరిణయమాడుతాడు గుప్తమైన సేనాపతి కుట్ర బహిర్గతమైన సేనాపతి తిరుగుబాటు ఇదీ కథ.

కృష్ణసాయి ఫిలిమ్స్‌వారు హిందీ నుండి తెలుగులోనికి డబ్ చేసిన ఈ చిత్రం ఈనెల 22 న తేదీన విజయవాడలో విడుదల కానుంది.

స్పెయిన్‌లోని సాన్ సెబాస్టియన్ అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాల్లో పాల్గొనడానికి "నమ్మినబంటు" చిత్రంతో వెళ్ళిన ప్రతినిధివర్గ సభ్యులు

ఎడమనుండి 2వ వారు శ్రీ కాటగడ్డ సరసయ్య (నవయుగ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్) శ్రీ జాగర మూడి లక్ష్మీసరసయ్య శ్రీ రంగారావు, శ్రీ గుమ్మడి, శ్రీ కొసరాజు రాఘవప్రసాద్, యార్లగడ్డ వెంకన్న చౌదరి ("నమ్మినబంటు" చిత్ర నిర్మాత)

త్వరలో విడుదలయ్యే తెలుగుచిత్రాలు

దేవర ఫిలిమ్స్‌వారి "కార్మికవిజయం" ఆంధ్రదేశ మంతటా ఈనెల 28 వ తేదీ విడుదల చేస్తారని తెలుస్తుంది.

తమిళ భాషలోనుండి డబ్ చేయబడిన ఈ చిత్రంలో వి. సరోజాదేవి, జెమినీ గణేశన్, కృష్ణంబ మొదలుగాగలవారు నటించారు.

ఈ నెల 29 వ తేదీన డివిజన్ ఫిలిమ్స్ వారి 'ఎత్తిరం' విడుదల కాబోతోంది ఈ చిత్రం కూడా తమిళ చిత్రానికి అనువాదమే సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, జెమినీ గణేశన్, చంద్రబాబు మొదలుగాగలవారు ఈ చిత్రంలో నటించారు

రత్నశ్రీ ప్రొడక్షన్స్‌వారి "భక్త విజయం" ఈ నెల 31వ తేదీన విడుదల కాబోతోంది. పండరీబాయి, మైనావతి, ఆదోని లక్ష్మి, రాజసులోచన, ఇ. వి. సరోజ ఈ చిత్రంలో నటించారు ఈ చిత్రం కన్నడంలో నుండి డబ్ చేయబడింది.

ఆగస్టులో విడుదలలు

గౌతమీ పిక్చర్స్‌వారి "కాలాంతకుడు" ఆగస్టు 5 వ తేదీన విడుదల కాగలదని తెలుస్తోంది.

పి. వి. యస్ ఫ్రొడక్షన్స్ వారి "భట్టివిక్రమార్క" ఆగస్టు 12 వ తేదీన విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి

ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, రంగారావు, రేలంగి, అంజలి, గిరిజ మొదలుగాగలవారు నటిస్తున్నారు

ఆగస్టు నెలలోనే వసంత్ పిక్చర్స్ వారి "సంచారి" విడుదల కాబోతున్నది కన్నడ భాషలోనుండి తెలుగులోకి డబ్ చేసిన ఈ చిత్రంలో రాజకుమార్, ఉదయకుమార్, సంధ్య, లీలావతి మొదలుగా గలవారు నటించారు.

ఆర్. ఆర్. పిక్చర్స్‌వారి ప్రొడక్షన్ నెంబరు 6 కూడా ఆగస్టులోనే విడుదల చేస్తారని తెలుస్తోంది ఈ చిత్రానికింకా పేరు పెట్టలేదు. రామారావు, బి. సరోజాదేవి, గిరిజ, కృష్ణంబ మొదలగువారు నటించారు

పద్మిరాజావారి "విజయ" కూడా ఆగస్టు నెలలో నే విడుదల కాబోతున్నది తమిళంలో తీయబడిన "మరగదం" అనే చిత్రాన్ని అనుసరించే దీని స్వతంత్రంగానే నిర్మించారు. ఈ చిత్రంలో రామారావు, సావిత్రి నటించారు

శ్రీ ప్రొడక్షన్స్‌వారు తాము తీస్తున్న 'అభిమానం' చిత్రాన్ని త్వరగా పూర్తిచేసి ఆగస్టు 26 వ తేదీన విడుదల చేయాలని పృచ్ఛిస్తున్నారు

ఈ చిత్రంలో సావిత్రి, నాగేశ్వరరావు, రేలంగి మొదలైనవారు నటిస్తున్నారు

టెలివిషన్, సినిమాలో తెలుగులోని సగంమంది ప్రేక్షకులు స్వతంత్రానికి తరలిపోయారు.

ఒకవేళను అసాధారణ సాహస కృత్యాలతో ఒక అపూర్వ వస్తువిశేషాన్ని తెచ్చే సుందరమైన దృశ్యాలు, భయంకర దృశ్యాలు, యుద్ధాలు, అనేకవిన్యాసాలు, మాయలు మాంత్రికాలు జానపద గాథలలోని మూలాలు ఇంగా అలరించే అంశాలన్నీ ఈ చిత్రంలో వున్నాయి.

ఒక భావంలోని చిత్రం మరొక భావంలోనికి అనుసరించబడినప్పుడు అధర విద్యాసానికి, అత్యద్భుతాలు పూర్తిగా పొందిక తడబాటు బాధ్యం కాదు

మరికొంత శ్రద్ధతీసుకొని వుంటే దబ్బింగ్ మరి బాగా వుండేది

ఆంధ్ర ప్రాంతపు మాటలు, పాటలు బాగా వున్నాయంటే చెప్పాలి

జగ్గడుగా జైరాజ్, రాకుమారిగా జబీన్ బాగానే నటించారు దీని నిర్మాత శ్రీ యర్రా అప్పారావుగారు, దర్శకుడు శ్రీ చంద్రకాంత్ గారు

ఈనెల 28 వ రాజశ్రీవారిచే విడుదల కానున్న "కార్మికవిజయం"లో సూలతి, బి. సరోజా

పరిచయం

రాజకపూర్

నటుడుగా, నిర్మాతగా, దర్శకుడుగా, బహుముఖాల్లో పరిశ్రమలో స్వకీయంగా సేవలు విశేషాల్లో కూడా ప్రఖ్యాతిచెందాడు రణ్‌బీర్ రాజ్ కపూర్.

1924 డిసెంబరు 14 వ తేదీన పెషావర్‌లో జన్మించాడు ప్రఖ్యాత భారత నటుడు పృథ్వీరాజ్ కపూర్ పెద్ద కుమారుడు

సూర్యుడు ఫైల్ ప్రొడ్యూసయిన తన తాత ఫిలిం పరిశ్రమలో మొట్టమొదట క్లాపర్ బాయ్‌గా చేరాడు ఆ తరువాత బొంబాయి టాకీస్‌లో అప్రెంటీస్‌గా కొన్నాళ్ళు పనిచేశాడు. తండ్రి నిర్వహించే పృథ్వీ నాట్య మండలిలో మేనేజర్‌గా, కళాదర్శకుడుగా, సంగీత సహాయదర్శకుడుగా, నటుడుగా కొంతకాలం పనిచేశాడు

రాజ్ కపూర్ నటించిన మొట్టమొదటి చిత్రం 'కిదార్ శర్మ' నటించిన పాత్ర 'నారద'

1948 లో "ఆగ్" చిత్రానికి ఆయన దర్శకత్వ బాధ్యతను నిర్వహించాడు ఆ చిత్రానికి నిర్మాత కూడా ఆయనే, ప్రధాన పాత్రను నటించింది కూడా ఆతడే

ఆ తరువాత ఆర్. కె ఫిలిమ్స్‌ను స్థాపించి వరుసగా బర్సాత్, ఆవారా, ఆహ్, బూట్ పాలిష్, శ్రీ 420, జాగ్తే రహో, అబ్‌ఢిల్లీదూర్ చిత్రాలు నిర్మించాడు ఈ చిత్రాల్లో కొన్నిటికి ఆయనే దర్శకత్వం వహించాడు దాదాపు అన్నిటిలోనూ ప్రముఖ పాత్రను నటించాడు కూడా

ఇదిగాక పరోక్ష 20 చిత్రాల్లో కూడా రాజ్‌కపూర్ నటించాడు ఇవి కాకుండా ఆర్ కె ఫిలిమ్స్ పతాకం క్రింద "జిస్ దేశ్ మేం గంగా బహతీ హై" తీస్తున్నారు. "జోకర్" అనే పరోక్ష చిత్రాన్ని తీయడానికి సన్నాహాలు చేస్తున్నారు

1952 లో అమెరికాకు కళ్ళిన భారతీయ ఫిలిం ప్రతినిధివర్గంలోనూ, 1954 లో సోవియట్ దేశం సందర్శించిన భారతీయ ఫిలిం ప్రతినిధివర్గంలోనూ సభ్యులుగా వున్నారు.

కార్లవివారీలో జరిగిన అంతర్జాతీయ ఫిలిం ఉత్సవంలో 'జాగ్తేరహో'లో నటనకు అత్యుత్తమ బహుమతిని పొందారు భారతీయ నటుల్లోనూ, దర్శకుల్లోనూ విశేషాల్లో కూడా పేరు తెచ్చుకున్నాడు రాజకపూర్.

ఆయన నిర్మించిన ప్రతిచిత్రం ఒక విశిష్టతను కలిగివుండటంవలన రాజకపూర్ అనతికాలంలోనే ఒక ప్రఖ్యాతి దర్శకుడుగా పేరు పొందగలిగాడు

బిమల్ రాయ్

ప్రఖ్యాత భారతీయ ఫిలిం దర్శకనిర్మాతల్లో ఒకరైన శ్రీ బిమల్ రాయ్ ఫిలిం పరిశ్రమలోకి మొట్టమొదట కెమేరామన్‌గా ప్రవేశించాడు ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్ రాజధానిగా ఉన్న ఢాకాలో ఆయన 1909 జూలై 12 వ తేదీన జన్మించాడు న్యూ థియేటర్స్ సంస్థలో ఆయన మొదట శ్రీ నితిన్ బోసుకు సహాయ కెమేరామన్‌గా వుండే వారు న్యూ థియేటర్ పతాకం క్రింది శ్రీ బారువా నిర్మించిన "దేవదాస్"కు ఆయన కెమేరామన్. ఆయన దర్శకత్వాన తయారైన మొదటి చిత్రం "ఉదయార్ పథే" (బెంగాలీలో) ఆ తరువాత ఆయన హిందీలో "హమ్ రాహీ" చిత్రానికి దర్శకత్వం వహించారు

1952 లో బొంబాయిలో ఆయన "బిమల్ రాయ్ ప్రొడక్షన్స్"ను నెలకొల్పి వరుసగా "దో బీఘా జమీన్", "నౌకరీ", "పరిణీత", "అమరావతి" "దేవదాస్"", "మధుమతి", "సుజాత" నిర్మించారు ఆయన ఫిలిమ్స్ డివిజన్ వారి కోసంతీసిన 'గౌతమబుద్ధ' డాక్యుమెంటరీ చిత్రానికి అవార్డులు లభించాయి అలాగే 'మధుమతి', 'సుజాత' చిత్రాలకు అనేక ఫిలింఫేర్ అవార్డులు లభించాయి.

అమెరికా విమానాలు రష్యాపై ఎగరడం న్యాయం కాదని చాలమంది బ్రిటిష్‌వారు అనుమానిస్తున్నట్లు ఇద్దరు లేబరు సభ్యులు పార్లమెంటులో తీర్మానం పెట్టారు

ఈ నెల 22 వ ఆంధ్రప్రదేశ్‌లో పూర్ణాలవారిచే విడుదలయిన శ్రీ కృష్ణసాయివారి 'వీరజగ్గడు' తెలుగు డబ్బింగ్ చిత్రంలో జగ్గడుగా నటించిన జైరాజ్.

స్వతంత్ర కాంగో

[శివ పేద తరువాయి]

ప్రజలను మోసగించడానికి ఈ సమావేశంలో బెల్జియన్ అధికారులు ప్రయత్నించారు. కాని కాంగో నాయకులు కవర్చిన కిరీకెరి సమైక్యతా కైఖరి 1960 జూన్ 30 వ కాంగోకి స్వాతంత్ర్య ప్రదానం చేసేటట్లు బెల్జియంకు ముక్కుతాళ్లు వేసి లాగడానికి తోడ్పడింది. అయితే అనమోళు జాతీయ రణరంగపల్లకి బెల్జియం అధికారులు కాంగోకు స్వాతంత్ర్యం యివ్వనిస్తే యించారే గాని వెంటనే అనేక సమస్యలు పన్నుతూ కూచున్నారు కాంగో రాజకీయ పార్టీలలో కలతలు తెచ్చి, తెగలమధ్య తంపులు పెట్టడం మీ ఎత్తుగడలలో కొన్ని వీటిని వమ్ము అధికారులు ఈ సంవత్సరం మే 22 నాటి పార్లమెంటరీ ఎన్నికల ద్వారా సాధించదలచారు ఇందుకై వారు నేషనల్ ప్రోగ్రెసివ్ పార్టీ పేరుతో ఒక సంస్థను ఎన్నికల్లో నిలబెట్టారు ఈ పార్టీ నాయకత్వానికి డబ్బు గుప్పించారు పోలీసు బలగాన్ని వినియోగించారు అయినా అమ్ముంబా నాయకత్వంవున్న కాంగో జాతీయోద్యమ పార్టీ, కసావుబు నాయకత్వంవున్న అబాకో పార్టీలే మెజారిటీ స్థానాలు సంపాదించాయి స్వాతంత్ర్య కక్షులు బలపడ్డాయి ఈ పార్టీల మధ్యనూ విభేదాలున్నట్లు చిత్రించడంద్వారాను, తెగలమధ్య అంతర్గతకక్షల్లో లాగి రెచ్చగొట్టడం ద్వారాను నాయకులమధ్య శత్రుత్వాన్ని రేపడం ద్వారాను బెల్జియం అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కొంతవరకు విజయం పొందారనుకూడా అయితే కాంగోకు సంపూర్ణ స్వాతంత్ర్యంవచ్చి తీరాలన్న విషయంలో అమ్ముంబా, కసావుబు పార్టీలమధ్య విభేదాలు లేవు రాజ్యాంగం తీయవలెనన్నా, ఫెడరల్ విధానాలపై మాత్రమే కొన్ని విభేదాలున్నాయి ఒక బ్రిటిష్ పత్రికా విలేకరి తెలిపినట్లు జాతీయోద్యమ నిర్భంగపాటు కల్పించే మంత్రివర్గం కాంగోలో ఏర్పడేందుకు బెల్జియం అధికారులు కతధా ప్రయత్నించారు"

బకొంగో, బలూబా, లులూవా జాతులు

కాంగో స్వాతంత్ర్యోద్యమంలో అంతర్జాతీయంగా, కాంగోకు పొరుగునవున్న పోర్చుగీసు వలస అంగోలా పక్కనుంటి ఫ్రెంచి సెంట్రల్ కాంగో ప్రజలమధ్య విభేదాలు సాధనకుకూడా ప్రజలు పోరాడారు. సామ్రాజ్యవాదాన్ని పూర్తిగా ఓడించాలంటే, వివిధ జాతులమధ్య ఐక్యత, సామరస్య సద్భావాలు అవసరమని కాంగో జాతీయోద్యమం గుర్తించింది పై మూడు దేశాలలోని అత్యధిక జనాభా "బాకాంగో" అనే ఒకే తెగకు చెందినవారే. గతంలో ఫ్రెంచివారు, పోర్చుగీసు, బెల్జియం వలసాధిపతులు ఆఫ్రికాను ఆక్రమించి తమలో తాము పంచుకోనేటప్పుడు ఈ బాకాంగో జాతి ప్రజలలో కొంతమంది బెల్జియం కాంగోలోనూ, మరికొంతమంది ఫ్రెంచి మెయిన్ కాంగోలో, మరికొంతమంది పోర్చుగీసు అంగోలాలోనూ చెల్లాచెదురు అయి బడ్డారు వలస విధానాలకి వ్యతిరేకంగా సమైక్య పోరాటం నడిపేందుకై ఈ జాతిలోని కింబంగ్యూ, కిల్వా, మపాండ అనే ముగ్గురు నాయకులు ఉద్భవించారు కాని తెగలమధ్య వికృతత్వం తమ అధికారాన్ని చెలాయించడానికి ఛంగమని భావించిన బెల్జియం అధికారులు ఆ తెగలలో తగవులు పెట్టడానికి యత్నించారు. పైగా ఏమీ ఏరుగని సంగతి చిత్రీకరణ, ఈ కొట్లాటలకు కారణం ప్రజల అజ్ఞానరహిత అని, కాబట్టి కాంగో బెల్జియం అధికారులు కేవలం వైశ్యం లేదనిఅధికారులు ప్రచారంచేశారు చేస్తున్నారు ఈ ప్రచారాన్నే బూర్జువా పత్రికలు పాటి ప్రజలకు భావనకు తెలుపుతున్నారు ఇందుకు ఉదాహరణే యిటీవల స్వతంత్ర కాంగోలో జరిగిన ఘటనలపై వ్యాఖ్యానిస్తూ, కొన్ని బ్రిటిష్ పత్రికలు "అసలు కాంగోకు యిప్పుడప్పుడే స్వతంత్రత్వం యివ్వమని ఎవరు చెప్పారు" అని ఎదురు ప్రశ్నించాయని "హిందూస్తాన్ టైమ్స్" లండన్ విలేఖరి వ్రాశారు

ఇటీవల కాంగోలో బలూబా లూలూ తెగలమధ్య ఘర్షణలు చెలరేగాయి వారిని ప్రజల రాజకీయ అస్తిత్వతనుపరిగణించి బెల్జియం పత్రికలూ, అధికారులూ చిత్రించారు. కాని ఈ ఘటనల వెనుక కలవు అధికారుల పాత్ర వుందనేది నిష్టం



స్వతంత్ర కాంగో రిపబ్లిక్

ఒక తెగవారిని మరో తెగవారిపై రెచ్చగొట్టేదుకు బెల్జియం ప్రభుత్వం కతధా ప్రయత్నించిందని అబాకో పార్టీ. అనేకసార్లు బెల్జియం రాజు బాడోయిన్‌కు నిరసన తెలిపి విమర్శించడం ఈ విషయాన్ని ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఘటనలకు కాంగోనుసందర్శించి, అక్కడి తెగల పరిస్థితిని సూక్ష్మతరంగా పరిశీలించి వచ్చిన బెల్జియన్ నాయకుడు జాక్‌లెమ్ వ్రాతలను పరిశీలించడం అవసరం. శ్రీ లెమ్ "లూలా బోర్డు జాతకం" అన్న పేరుతో ఒక గ్రంథాన్ని రచించాడు. అందులో కొన్నిటిని ఉటంకిస్తాను -

"గత శతాబ్దంగా కాంగోలోని బాలూబా, లూలా తెగల శాంతి, సుహృద్భావ వాతావరణంలో సహజీవనం నెరపుతున్నాయి. ఈ రెండు తెగలమధ్య ప్రాచీన కాలంలో వున్న వైమనస్యాలు కేవలం పాతికేళ్లనుండి మాత్రమే. కాని కాంగోకు స్వాతంత్ర్య ప్రదానం జరగడంతోనే ఈ రెండు తెగలమధ్య వైమనస్యం పెరగజొచ్చింది కాంగో జాతీయోద్యమానికి అండగావున్న బాలూబా తెగ మొత్తంగా స్వీయ స్వాతంత్ర్యాన్ని కావాలని కోరింది ఈ సమస్యాన్ని నిరోధించాలంటే, లూలా తెగవారికి బెల్జియం అధికారులు ఆధారపడ దలచారు"

కాంగోలో విదేశీ గుత్త సంస్థల ప్రాబల్యం

కాంగో నేడు కాదు నీ కొక్కి ఆర్థిక పురోగతిని అడిమి పెడుతూన్న యూనిమిరా" గనులు ప్రపంచములో ఉత్పత్తి అయే కోబాల్ట్, యూరేనియం, రేడియం విలువైన ఖనిజాలను తగినంతగానే ఉత్పత్తి చేస్తున్నాయి ఈ కంపెనీ తీస్తున్న లాభాలు ఖనిజాలకు నిలయమైన కాంగో జీవితాన్ని, ఆర్థికరంగాన్ని పిల్చి పిప్పిచేస్తాయనీ అమెరికా గుత్త వ్యాపార పత్రిక "వాల్ స్ట్రీట్ జర్నల్" పత్రిక వ్యాఖ్యానించిందంటే ఈ కంపెనీ ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు అయితే "వాల్ స్ట్రీట్" అలా వ్రాయడానికి కారణంలేక పోలేదు. చాలదూరదృష్టితో వ్రాసింది ఏమంటే అమెరికా పెట్టుబడులు కాంగో పరిశ్రమలో వ్యాపిస్తున్నాయి. ఈ సాదు కేంద్రంలో ఉత్పత్తి అయే యురేనియంలో అత్యధిక భాగాన్ని అమెరికాయే కొనుగోలు చేస్తోంది

ఈ విధంగా నిన్న మొన్నటివరకూ బెల్జియం వలసగా వుండి స్వాతంత్ర్యం పొందిన కాంగో ప్రజలు యూరప్ అఫ్రికా ఖండంలోవలస వ్యవస్థకు స్వస్తి వాక్యం చెప్పడానికి జరిగే ఉద్యమపరంలో తోటి స్వతంత్ర ఆఫ్రికా దేశాలకు నేడోదారిచూపుతూవున్నారు అయితే కాంగో ప్రజలు నేడెదుర్కొంటున్న కొన్ని సమస్యలు ధృవదిక్తిలో సమైక్యదృష్టితో, అనేక శక్తుల దీక్షతో ఎదుర్కొంటూ కాంగో చరిత్ర నూతన అధ్యాయాన్ని లిఖించడానికి పీఠిందడు పక్షపాతిపై ఆధారపడి శ్వాసలు చేస్తే దేశానికి సర్వత్రా అందదందక లభిస్తాయనడంలో సందేహంలేదు.

మూల పదార్థాలు:

5. కాల్షియం

భూమిపై పొరలుగా ఉండే పదార్థంలో సుమారు 80 రకాలు కాల్షియం ఈ పదార్థం సున్నం రూపంలో మనకు నిత్యమూ కనిపిస్తూ ఉంటుంది మనకు సున్నాన్ని ఇళ్లు కట్టడానికి, కాంక్రీటులో కలుపుకోవడానికి, పనుపులో చేర్చి పాలరాతి చెక్కడానికి ఉపయోగిస్తాం. "సున్నంలోకి ఎనుగు రక్తం కాదు చెక్కుడు" అనేమాట మనం నిత్యమూ వినేది ఇందులో అతిశయోక్తి ఏమీ లేదు సున్నం ఎముకలలో ఉన్నది ఎముకలలో సున్నం తక్కువైతే

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

వైద్యులు "కాల్షియం" ఇంజెక్షన్లు ఇస్తారు

గర్భస్థశిశువు అనే మాట వినేవుంటాం. గర్భస్థుల్లో సున్నం (కాల్షియం) ఉన్నది. గర్భస్థులు కాల్షియం పిల్లలకు పెట్టేటప్పుడు పిల్లలకు ఎముకలు నిత్యమూ కనిపిస్తూ ఉంటుంది మనకు సున్నాన్ని ఇళ్లు కట్టడానికి, కాంక్రీటులో కలుపుకోవడానికి, గోడలకు వేసుకోవడానికి, పనుపులో చేర్చి పాలరాతి చెక్కడానికి ఉపయోగిస్తాం. "సున్నంలోకి ఎనుగు రక్తం కాదు చెక్కుడు" అనేమాట మనం నిత్యమూ వినేది ఇందులో అతిశయోక్తి ఏమీ లేదు సున్నం ఎముకలలో ఉన్నది ఎముకలలో సున్నం తక్కువైతే

కొన్ని విశేష గుత్త వ్యాపారసంస్థలు అన్నాయి వ్యాపారాలు కాస్త్రీ